కథ

# అమ్మ మనసూ మారుతోందా?

డా.కొఠారి వాణీ చలపతిరావు

ఇప్పుడు నా సమస్యల్లా మా అమ్మాయి అపూర్వ.

పేరుకు తగ్గట్టే అది తనలాంటి అమ్మాయి ఇంతకు పూర్వం ఎవ్వరూ లేరన్నంతగా తనతోనే ఈ సృష్టి ప్రారంభ మైందన్నంతగా విభిన్నంగా, విచిత్రంగా ఉంటుంది. దాని ఆలోచనలూ అంతే!

దానికి ఇప్పుడు ముప్పైయ్యేళ్లు దాటాయి.

ఎమ్.సి.ఏ. పాసయి ఓ ఎమ్.ఎన్.సి.లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. ఎప్పుడూ ఏదో ప్రాజెక్టు వర్కు... కాన్ఫరెన్సులు, మీటింగులు అంటూ హడావుడిగా క్షణం తీరికలేనట్టుగా ఉంటుంది పొద్దున ఏడు గంటలకు టిఫిన్ అయినా చెయ్యకుండా ఆఫీసుకెళుతుంది. మళ్లీ రాత్రి ఏ తొమ్మిదింటికో, పదింటికో వస్తుంది. వస్తూనే అలసటగా పక్కమీద వాలిపోతుంది. తిన్ననాడు ఇంత తింటుంది లేని నాడు అది కూడా లేదు. ఆదివారం కూడా కంప్యూటర్ ముందు కూర్చుని ఏదో వర్క్ చేసుకోవటమే గానీ ఓ మాటా ముచ్చటా ఉండదు. దాని నోట్లో నుంచి 'అమ్మా' అన్న పిలుపూ అపురూపమే నాకు. కనీసం దాన్ని గురించీ అదీ ఎప్పుడూ ఆలోచిస్తున్నట్టు కనిపించదు. వర్క్ గురించి తప్ప కానీ తల్లిగా నేను ఆలోచించకుండా ఉండలేను కదా! 'బాధ్యత' అనే గాక దాని సుఖసంతోషాల పట్ల నాకూ ఆరాటం, కోరిక ఉంటాయి కదా!

అందుకే ఒక్క నిముషం అది తీరికగా కనిపిస్తే బాగని కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తూ ఉంటాను. అది తలెత్తి నా వైపు చూస్తుందని, రిలాక్సింగ్‌గా కుర్చీలో నడుం వెనక్కు వాల్చి కూర్చుని కనిపిస్తుందనీ కాచుకుని కూర్చుంటాను. అలాంటి సమయంలో కాక వేరే ఏ సమయంలో పలకరించినా 'అమ్మా' నన్ను డిస్టర్బ్ చేయకు" అంటుంది. ఆ అనటం ఒక్కోసారి కసురుకున్నట్టుగా కూడా అంటుంది. అందుకే ఆ ఎదుపుతెన్నులు! ఆ రోజు అవకాశం దొరికీ దొరకగానే ఠక్కున 'అపూర్వా!' అని పిలిచాను. "ఏమిటన్నట్టు' తలెత్తి చూసింది.

"ఇప్పుడు నీ వయసెంతో తెల్సా!" అన్నాను.

ప్రశ్నలొద్దు.. విషయంలోకి సూటిగా రమ్మన్నట్టు.. ముఖమూ, కనుబొమలు చిట్లించింది.

"నీ జీవితాన్ని నువ్వు పట్టించుకోవడం లేదు అన్నాను. నేను చెప్పదలుచుకున్న భావం అంతా ఆ ఒక్క వాక్యంలో ఇమిడి ఉందని అనుకుంటూ కానీ అర్థం కానట్టు ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి వాచీ వంక చూసుకుంది. తన సమయాన్ని నేను వృథా చేస్తున్నానన్న సందేశాన్ని నాకందిస్తూ.

"థర్టీ ప్లస్‌లో ఉన్నావ్.. ఇంక పెళ్లెప్పుడు చేసుకుంటావ్?" అన్నాను అసలు పాయింట్‌కి వస్తూ.

"నాకు టైమ్ లేదు!" అంది ఠక్కున.

"దేనికి పెళ్లి చేసుకోవటానికా? అలా అని వృద్ధకన్యవైపోతే రేపు నిన్నెవరు పెళ్లి చేసుకుంటారు?" అన్నాను.

"పెళ్లి జీవితంలో అంత ముఖ్యమా?" అంది నాకు సవాల్ విసురుతున్నట్టుగా.

"ఉద్యోగం, డబ్బు సంపాదన ఇవే ముఖ్యమనా నీ ఉద్దేశం?" నేనూ ప్రతి సవాల్ విసిరానని అనుకున్నాను. కానీ అపూర్వ నా మాటల్ని గడ్డిపోచలా తీసేసి పక్కనపెట్టినట్టు దాని ఫేషియల్ ఎక్స్‌ప్రెషన్, దాని బాడీ లాంగ్వేజ్ నాకు చెప్పక చెప్పాయి.

"నాకు కెరీర్ ముఖ్యం" అంటూ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయింది. చివుక్కుమంది నా మనసు. కన్నతల్లిగా, పెద్దవయసుదానిగా దాని దృష్టిలో నాకు, నా మాటకు ఏమాత్రం విలువ లేకపోవటం నాకు బాధ అనిపించింది. దాని కళ్లకు అమ్మలా కాకపోయినా అసలు నేనొక ప్రాణం ఉన్న మనిషిలా కూడా కనబడటం లేదు. ఓ కుర్చీనో, ఓ బల్లనో, ఓ అలమారానో చూసినట్టుగా నన్ను చూస్తున్నట్టు నాకనిపించింది. దాని దృష్టిలో దాని కంప్యూటర్‌కున్న విలువ నాకు లేదు. అందుకే "ఏంటో జీవితం?" అని దాన్ని ఉద్దేశించే కాదు నన్ను ఉద్దేశించి కూడా నేను ఎన్నోసార్లు ప్రశ్నించుకున్నాను. నాలోని ఆ నిరాశకు కారణం అపూర్వ ప్రవర్తన.

నా కూతురు నా దగ్గరకొచ్చి కూర్చుని నాతో ఎప్పుడూ కబుర్లు చెప్పదు.

ఎంతో శ్రమపడి .. ప్రేమగా వండి పళ్లెంలో పెట్టిన పదార్థాలను ఇష్టంగా తింటూ 'బాగున్నాయని' మెచ్చుకుంటూ, 'మా అమ్మకు నేనంటే ఎంత ప్రేమ' అన్న భావనని తన కళ్లల్లో గానీ, ముఖంలో గానీ పలికించదు.

నా వంట్లో నలతగా ఉన్నా, జ్వరం వచ్చి పడుకున్నా దగ్గరకి వచ్చి.. నుదుటి మీద చెయ్యేసి 'అమ్మా! ఎలా ఉంది?' అని ఆప్యాయంగా అడగదు.

ఎప్పుడూ ఏదో లోకంలో ఉన్నట్టు ఉంటుంది.

ఎటో చూస్తూ ఏదో ఆలోచిస్తూ ఉంటుంది.

కెరీర్ క్రేజ్‌లో ఇదెక్కడ పిచ్చిదైపోతుందోనని భయమేస్తుంటుంది నాకు దాని వాలకం చూస్తుంటే.

నా భయాన్నీ, నా బాధను ఎవరితోనయినా చెప్పుకుని ఉపశాంతి పొందటానికి, భాగం పంచి పెట్టి బరువు దింపుకోవడానికి నాకు మా ఇంట్లో 'నా వాళ్లు' ఎవ్వరూ లేరు.

మా వారిదీ మా అమ్మాయి తీరే!

ఆయన ఇంట్లో ఉండేదే తక్కువ! ఆయన 'సమయం'మంతా పగలూ.. ఒక్కోసారి రాత్రులు కూడా. ఆఫీసులో కంప్యూటర్ల మధ్య కొట్టుమిట్టాడుతూ ఉంటుంది.

ఆయన మాత్రం 'దాని ముందు కూర్చుంటే నాకు టైమే తెలియదం'టారు. ఆయనా కంప్యూటర్ మనిషే గనుక కూతురు కంప్యూటర్‌లో తనను మించి సాధిస్తున్న అద్భుతాలు చూసి గర్వపడుతూ ఉంటారు. ఇంకా ఏవేవో చెయ్యమని ప్రోత్సహిస్తూ ఉంటారు.

దొందూ.. దొందే! ఇంక నేనెవ్వరితో చెప్పుకోను నా బాధ? దానికెలాగూ దాని వయసు గుర్తు లేదు. తండ్రిగా ఈయనకయినా గుర్తుండాలి కదా. పోనీ నేను గుర్తు చేసినప్పుడన్నా దాని పెళ్లి గురించి బాధ్యతగా ఆలోచించాలి కదా! ఊహూ! అలా చెయ్యకపోగా "ఎప్పుడూ పెళ్లి, పిల్లలు.." అంటూ వెనకటి కాలం ముసలమ్మలా అలా సణుగుతూనే ఉంటావా? కాలం మారిందోయ్ ఇప్పుడు. ఈ తరం పిల్లల ఆలోచనా విధానానికి అనుగుణంగా మనం కూడా మారాలి" అంటూ నాకే ఓ లెక్చర్ ఇస్తూ ఉంటారు.

దాంతో నా ఆందోళన మరింత పెరిగింది ఈ మధ్య!

ఒక్క మా అమ్మాయి గురించే కాక ... మారుతున్న ఈ వ్యవస్థ గురించీ నా మనసు ఆలోచించడం మొదలుపెట్టింది.

ఇలా జీవితం అంతా కంప్యూటర్ ముందు కూర్చుని మెదడుకు మాత్రం పదును పెడుతూ ఉంటే, మరి మనసు మాటేంటి...? ప్రేమ, మమకారం, వాత్సల్యం... వంటి అనుభూతులు కనుమరుగై పోతే అవి మనిషి జీవితంలోంచి మాయమైపోతే అప్పుడు ఈ మనుగడకు అర్థం ఏముంది? సార్థకత ఎక్కడుంది...?" అన్నీ భయాలే నా మనసులో...! ఆలోచనలతో తల బద్దలై పోతుంది నాకు!

* * *


జీవితంలో ఒక్కోసారి అనుకోని అద్భుతాలు జరుగుతూ ఉంటాయి. మొండికేశాయనుకున్న సమస్యలు ఎవరో మంత్రం వేసినట్టు తమంత తాముగా చిక్కుము

దులను విప్పుకుని మనసుకు హాయినీ, ఆనందాన్నీ కలిగిస్తుంటాయి.

మా ఇంట్లోనూ ఆ రోజు అలాంటి అద్భుతమే జరిగింది.

ఎవరితోనూ, ఏ విషయంలోనూ అంటీ ముట్టనట్టు ఉండే మా అపూర్వ ఆ రోజు ఓ అబ్బాయిని వెంటబెట్టుకుని వచ్చి వాళ్ల నాన్నకూ, నాకూ చూపించి "హి ఈజ్ మిస్టర్ సంపత్... మేమిద్దరం మ్యారేజ్ చేసుకోవాలని డిసైడ్ చేసుకున్నాం!" అంది సింపుల్‌గా.

ఒక పక్కన ఆశ్చర్యం! మరోపక్కన ఆనందం! ఉక్కిరిబిక్కిరైంది నా మనసు! నా కూతురు పెళ్లి చేసుకోబోతున్న ఆ అబ్బాయి గురించిన వివరాలు తెలుసుకోవాలని ఉన్నా "పెళ్లి చేసుకుంటా"నని అంటోంది.. అంతే చాలు!" అన్న ఆనందం ముందు అది చాలా చిన్న విషయంగా అనిపించింది. మా వారు మాత్రం ఆ అబ్బాయి గుణగణాల గురించి, కుటుంబం గురించి ఆరా తీయకుండా కేవలం కెరీర్ గురించిన ప్రశ్నలే ఒక దాని వెంట ఒకటి వేస్తున్నారు.



వంటింట్లో 'టీ' పెడుతున్న నేను.. అటుగా వచ్చిన అపూర్వనుద్దేశించి.

"ఏమీ పట్టనట్టుండే మా అపూర్వ కూడా మొత్తానికి ప్రేమలో పడిందే" అన్నాను నవ్వుతూ. నేను ఆశించినట్టు సిగ్గుపడకుండా.. ముఖం చిట్లించి.

"నేను ప్రేమలో పడటం ఏంటి...? నాకు అంత తీరిక ఎక్కడుంది..?" అంది. ఆశ్చర్యపోయాను నేను.

"అయితే నువ్వు, ఆ అబ్బాయి ప్రేమించుకోలేదా..? మరి పెళ్లి అంటూ నీ అంత నీవు..?"

"మేమిద్దరం ఒక ప్రాజెక్టులో కలిసి పనిచేశాం. 'పని' తప్ప మా ఇద్దరికీ మరో ధ్యాస ఉండేది కాదు. పెళ్లి చేసుకోమని మీరు నన్ను ఇంట్లో పోరు బెడుతున్నారు కదా.. ఎవరో ఒకర్ని చేసుకోవాలని కదా అని "మనం పెళ్లి చేసుకుందామా" అని సంపత్‌ని అడిగాను. తనూ ఎప్పటికైనా ఎవరో ఒకర్ని చేసుకోవాలి గదా.. అందుకే ఓ.కే చెప్పాడు. పెళ్లి కూడా రిజిస్ట్రార్ ఆఫీసులోనే..." అని తన మరో నిర్ణయాన్ని వినిపించింది అపూర్వ. ఆ తర్వాత తండ్రికి వినిపిస్తే ఆయనా సింపుల్‌గా "అదే బెటర్!" అంటూ కూతురి మాటలకు తాళం వేశారు.

అపూర్వ ఏం మాట్లాడినా 'దటీజ్ గుడ్', 'డూ లైక్ దట్'!, 'ఎక్సలెంట్ ఐడియా'! అనటం ఆయనకు అలవాటు.

నా మనసు మాత్రం గాలి తీసిన బుడగలా అయిపోయింది దాని మాటలతో. ఎన్నో ఏళ్లుగా దాని పెళ్లి గురించి నేను కన్న కలలు ఒక్కసారిగా చెదిరిపోయినట్లు అనిపించింది. సంప్రదాయబద్ధంగా మేళాలు తాళాలు, మామిడాకు తోరణాలు, పసుపు బట్టలు, తలంబ్రాలు ఇలా ఎన్నో అనుకున్నాను. కానీ ఇప్పుడు అవన్నీ.. ఏవీ ఉండవు కాబోలు.

అనుకున్నట్టుగానే ఆ తరువాతి నెలలో మేము ఇద్దరం, సంపత్ తల్లిదండ్రులు, రిజిస్ట్రారు, కొన్ని సంతకాలు.. అంతే! వీటితో పెళ్లి అయిపోయింది. అంతా కలలో జరిగినట్టు అనిపించింది. మా వియ్యపురాలు, వియ్యంకుడు కూడా ఈ పెళ్లిలో నిమిత్తమాత్రులేనని ఉదాసీనంగా ఉన్నవాళ్ల ముఖాలు చెప్పకచెప్పాయి.

* * *

పెళ్లి కాగానే ఒక ఎమ్.ఎన్.సి. నుంచి మరో ఎమ్.ఎన్.సి.కి మరింత ఎక్కువ జీతానికి మారుతూ మా అమ్మాయి అపూర్వ, అల్లుడు సంపత్ బెంగుళూరు షిఫ్టయిపోయారు. ఈ కంపెనీ జాబుల్లో ఇక్కడి కన్నా అక్కడ ఎదిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయట. ఇద్దరూ పోటీలు పడుతున్నట్టు కెరీర్ గురించి గంటలు గంటలు మాట్లాడుకుంటూ ఉంటారు.

ఓ సినిమా లేదు.. షికారు లేదు.


సిగ్గులు.. సరసాలు.. సరదాలు, చిలిపి చూపులు.. ఎదురుచూపులు ఇవేవీ వాళ్లలో మచ్చుకైనా కనిపించలేదు. ఎప్పుడూ ఏదో హడావుడో, ఉరుకులూ పరుగులూ, చూపులెప్పుడూ వాల్‌క్లాక్ మీదే. ఇక్క అక్కడికెళ్లి ఎలా ఉంటారో!" అనుకుంటూ ఉండగానే వాళ్లు వెళ్లి రెండు నెలలు కూడా గడిచిపోయింది. కూతురి కొత్త కాపురం కబుర్లు వినాలన్న ఆసక్తితో రోజుకు రెండుసార్లయినా ఫోన్ చేస్తున్నాను.

"ఏం చేస్తున్నావే? అని ఎప్పుడు అడిగినా "వర్క్ చేసుకుంటున్నాను...!" అనో, "ఇంకా ఆఫీసులోనే ఉన్నాను .. ఈ రోజు లేట్ అయింది!" అనో సమాధానం చెబుతుంది.

"కొత్తగా పెళ్లయిన వాళ్లు మీరు.. సరదాగా ఏ సినిమాకో, పార్క్‌కో వెళ్లి రావచ్చుగా!" అంటే "టైమ్ లేదు.. బిజీ!" అంటుంది. ఆదివారం నాడూ అదే సమాధానం!

"సంపత్ ఏం చేస్తున్నాడు?" అని అడిగితే "అతని గదిలో అతను బిజీగా ఉన్నాడు..!" అంటుంది. ఈ విడి గదులేమిటో తెలియక ఆశ్చర్యపోతాను నేను. దంపతులైన వాళ్లకు కలిసి మాట్లాడుకోవటానికి, కలిసి భోజనం చేయడానికి, కలిసి పడుకోవటానికి కూడా టైమ్ ఉండకపోవటం ఏమిటో ఎంత ఆలోచించినా నాకర్థం కాదు. కొత్తగా కాపరానికి వెళ్లిన కూతురు నుంచి నా చెవులు ప్రతిరోజూ ఫోన్ రింగ్ కోసం ఎదురుచూస్తూ ఉంటాయి.

"అమ్మా! నీ మీద



బెంగగా ఉంది... నువ్వు, నాన్న, మన ఇల్లు పదేపదే గుర్తుకొస్తున్నాయి.." అనో, "అమ్మా! ఫలానా, కూర, ఫలానా పచ్చడి ఎలా చేయాలో చెప్పు!" అనో ఫోన్లో మాట్లాడుతుందని నా మనసు ఆశ పడుతుంది. కానీ ప్రతీరోజూ నిరాశే! అపూర్వ తనంత తానుగా ఎప్పుడూ ఫోన్ చెయ్యదు. నేను చేస్తే మాట్లాడుతుంది.. అంతే!"

"ఫోన్ అయినా చెయ్యవేమే!" అంటే "టైమ్ దొరకడం లేదమ్మా! బిజీగా ఉంటున్నాను..." అంటుంది.

"టైమ్" "బిజీ" ఈ రెండు మాటలూ వినివినీ విసుగొచ్చేస్తుంది నాకు. తరచి తరచి నేను అడుగగా.. అపూర్వ చెప్పిన సమాధానాలను బట్టి వాళ్ల లైఫ్‌స్టయిల్ నాకు అర్థమైపోయింది. అపూర్వ ఇంట్లో అసలు వంట చెయ్యదు. ఇద్దరూ కలసి హోటలుకెళ్లి తినిరావడమో, పార్సిల్స్ తెచ్చుకోవడమో చేస్తారు. ఇంట్లో స్టవ్, సరుకులు ఉన్నది అప్పుడప్పుడు టీ పెట్టుకోవడానికి, బ్రెడ్ ముక్కలు కాల్చుకుని తినడానికి!

అలమరాల్లోని డబ్బాల్లో బిస్కట్లు, ఫ్రిజ్‌లో పండ్లు ఉంటాయి. ఏ అర్ధరాత్రో ఆకలేస్తే వాటితో కడుపు నింపుకుంటూ ఉంటారు.

ఇద్దరికీ విడివిడిగా చెరొక పడకగది ఉన్నాయి.

ఒకే గదిలో ఉంటే డిస్టబెన్స్ అట! కాన్సన్‌ట్రేషన్ ఉండదట! వర్క్ చేసీ..చేసీ అలసిపోయి వళ్లు తెలియకుండా ఎవరి గదుల్లో వాళ్లే నిద్రపోతారు సాధారణంగా!

ఎప్పుడోగానీ ఏకశయ్య పడక సాధ్యం కాదు. బహుశ అది కూడా కంప్యూటర్ పనిలా యాంత్రికమైన పనే అయి ఉంటుంది. అపూర్వ యథాలాపంగా చెప్పిన మాటల్ని బట్టి అక్కడి సంసారం సంగతులను అర్థం చేసుకుంటూ ఊహించుకుంటుంటే "ఎక్కడికెళ్తోంది నేటి యువతరం?!" అనిపించి ఆశ్చర్యం, కోపం కూడా కలుగుతున్నాయి నాకు.

అనురాగాలు, ఆప్యాయతలు, అనుభూతులు, సుఖ సంతోషాలు ఇవేవీ లేని జీవితం.. అదేం జీవితం?



ఎలాగోలా బతికేస్తే ఇక మనిషికీ పశువుకీ తేడా ఏముంది? చూపుతో, మాటతో, స్పర్శతో, ఇద్దరూ ఒకటవ్వటంతో ప్రేమను ఇచ్చిపుచ్చుకోకపోతే వాళ్లు భార్యాభర్తలు ఎలా అవుతారు .. అది సంసారం ఎలా అవుతుంది? అన్నీ ఆందోళనతో కూడిన ఆలోచనలే నాలో! "ఇలా అయితే ఎలా?" అన్న దిగులు ప్రతిక్షణం నన్ను అంటిపెట్టుకునే ఉంటోంది.

అపూర్వ పెళ్లి కాకముందు కాలేదన్న సమస్య!

ఈ సమస్యలు చాలవన్నట్టు మరో పెద్ద సమస్య వచ్చి నా నెత్తిన పడింది. ఆరోజు.. ఎప్పుడూ ఫోన్ చెయ్యని అపూర్వ నాకు ఫోన్ చేసి "అమ్మా! నేను, సంపత్ డైవర్స్ తీసుకోవాలనుకుంటున్నాం" అంది. ఆ రోజు పెళ్లి కబురు ఎంత సింపుల్‌గా చెప్పిందో ఈ రోజు విడాకుల కబురూ అంతే సింపుల్‌గా చెప్పింది.

నేను మాత్రం చాలా షాక్‌కు గురయ్యాను.

పెళ్లయి పట్టుమని పది నెలలు కూడా కాలేదు. అప్పుడే దాని నోటంట విడాకులమాట.. వళ్లు మండిపోయింది నాకు.

"జీవితం అంటే బొమ్మలాట అనుకున్నావా? నీ ఇష్టం వచ్చినట్టు ఆడించడానికి పిచ్చిపిచ్చిగా ఆలోచించి తప్పుడు నిర్ణయాలు తీసుకున్నావంటే ముందు ముందు పశ్చాత్తాపపడాల్సి వస్తుంది." అన్నాను.

"ఇద్దరికీ సరిపడనప్పుడు విడిపోతే తప్పేముంది?"

"ఎందుకు సరిపడటం లేదు.. ఎక్కడొస్తోంది మీ ఇద్దరికీ కొట్లాట?"

"ఎక్కడ రాదు అని అడుగు! ప్రతి దానికీ కొట్లాటే. రాత్రి నేను ఇంటికొచ్చేసరికి లెవన్ అయింది. హోటల్స్ కూడా బంద్ అయ్యాయి. బాగా ఆకలి మీదున్నాను. ఇంట్లో ఉన్న సంపత్ రైస్ కుక్కర్‌లో కాస్త బియ్యం కడిగి పడెయ్యొచ్చుగా. వళ్లు మండి గయ్యిన అరిచాను. "నేనేదో వర్క్ చేసుకుంటూ మర్చిపోయాను" అన్నాడు. నిన్న ఉదయం ఓ పక్క నాకు లేట్ అవుతుంటే తన ప్యాంటు షర్టు మాత్రం ఐరన్ చేసుకుని నా డ్రెస్ అక్కడ అలాగే పడేశాడు. బయటికెళ్లి బ్రేక్‌ఫాస్ట్ తేవటానికి రోజూ పంచాయితే.

"నీకూ వెహికల్ ఉందిగా నువ్వెళ్లొచ్చుగా అంటాడు" అంటూ విడాకుల కారణాలను ఏకరువు పెట్టింది అపూర్వ. దాంతో నాకర్థమైపోయింది. వీళ్లు ఎంత తెలివితక్కువతనంతో కాపురాన్ని కూల్చుకోబోతున్నారో కంగారు పుట్టి అప్పటికప్పుడు గరుడ బస్సులో టిక్కెట్లు బుక్ చేసుకుని ప్రయాణమయ్యాను. దానికి మంచీ, చెడూ చెప్పి జీవిత విలువలను వివరించాలంటే అది అంత హడావుడీగా ఫోన్‌లో జరిగే వ్యవహారం కాదు. ముఖాముఖి.. ఎప్పుడు ఏ మాట ఎలా మాట్లాడాలో అలా మాట్లాడి మనసుకు ఎక్కేలా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఆ ప్రయాణం పెట్టుకున్నాను.

సాయంత్రం మా ఆయన ఆఫీసు నుంచి ఇంటికొచ్చాక అపూర్వ అన్న విడాకుల మాట, నా ప్రయాణం గురించీ చెబితే ఆయన ఎంతమాత్రం రియాక్ట్ కాక

## మమత కోరిక

కేరళ కుట్టి మమతా మోహన్‌దాస్‌కి రెండు కోరికలున్నాయిట. అవేంటంటే- విజయశాంతి చేసినటువంటి పాత్రలు కొన్నయినా చేయాలని వుందిట. అలాగే కమల్ హాసన్ సరసన ఒక్క సినిమాలో అయినా నటించాలని తెగ ఉవ్విళ్లూరుతోందిట. మరి మమతా మోహన్ దాస్ కోరికలు ఎప్పటికి తీరతాయో కదా. ప్రస్తుతం తన దృష్టంతా నటనమీదే అని చెప్పే మమత రోజూ జిమ్‌కి వెళ్లడం మాత్రం మానసంటోంది.

పోగా "ఈ రోజుల్లో డైవర్స్ చాలా కామన్ అయిపోయింది. దాని కోసం నువ్వు ఇంత హడావుడిగా ఏదో కొంపలంటుకుని పోతున్నట్టు ప్రయాణం అవ్వటం ఎందుకూ?" అన్నారు కూల్‌గా.

'ఏం మనిషి ఈయన?' అనుకుని తలపట్టుకోవటం తప్ప ఆయనలో ఎంతమాత్రం నేను చలనం తీసుకుని రాలేనని అర్థమైపోయింది నాకు. నాలుగు రోజులు బెంగుళూరులో అక్కడే ఉండి ఇద్దరికీ నోరు నొప్పి పుట్టేలా హితబోధ చేసి... జీవితం అంటే ఏమిటో నేర్పించే ప్రయత్నం చేసి తాత్కాలికంగానయినా విడాకుల ప్రోగ్రాం ఆపించేసరికి నాకు విపరీతమైన అలసట వచ్చేసింది.

ఆ అలసటతోనే తిరుగుప్రయాణం అయ్యాను.

బస్సులో కూర్చున్నాననేగానీ మనసు మనసులో లేదు.

తుమ్మితే ఊడిపోయే ముక్కులా కండిషన్సు, కాంప్రమైజు కావడాల మీద అపూర్వ వైవాహిక జీవితం ఎన్నాళ్లు నిలుస్తుందన్న భయం పట్టుకుంది నాకు. క్షణం క్షణం నేనిలా భయపడి చావాల్సిందేనా ఈపిల్ల మూలంగా. ఎప్పుడేం గొడవలు వస్తాయో వీళ్లిద్దరి మధ్య, మళ్లీ 'విడాకుల'ని ఎక్కడంటారో అని నిత్య నరకం అనుభవించాల్సిందేనా నేను? పెరిగి పెద్దయి కూడా వాళ్ల జీవితం గురించి వాళ్లు పట్టించుకోకుంటే ఎలా?" తల బద్దలై పోతోంది నాకు ఆలోచనలతో.

అపూర్వ ఓ రోజు.. అక్కడి నుంచి నేను వచ్చిన నెల రోజులకు ఫోన్ చేసింది తనంత తానే.

"అమ్మా! యాక్సిడెంటల్‌గా నేను ప్రెగ్నెంట్ అయ్యాను. ఈ రోజే గైనకాలజిస్ట్‌ని కనసల్ట్ చేసి ఎబార్షన్ చేయించుకుందామనుకుంటన్నాను." అంది.

ఆ మాటలు వినగానే నాకు ఒకపక్క ఆనందం, మరో పక్క ఖంగారు కలిగాయి.

"వద్దు.. వద్దు.. ఉండు! ఈ రోజే నేను నీ దగ్గరికి వస్తున్నాను. నేను వచ్చేదాకా నువ్వు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దు..!" అంటూ తక్షణమే బస్సెక్కి హడావుగా నా కూతురి ఇంటికి చేరుకున్నాను. హైదరాబాద్.. బెంగుళూరుల మధ్య షటిల్స్ తప్పడం లేదు నాకు. 'యాక్సిడెంటల్‌గా కడుపొచ్చిందట! గుండెలు బండబారిపోతే జీవితంలో మధురానుభూతిని కలిగించాల్సిన విషయాలు కూడా ప్రమాదాల్లాగే అనిపిస్తాయి' అనుకున్నాను బస్సులో ప్రయాణం చేస్తూ.

వెళ్లిన రోజే నోరు నొప్పి పుట్టేలా కూతురికి, అల్లుడికి నచ్చచెప్పేసరికి విసుగొచ్చింది.

పిల్లలు పుడితే రాబోయే ఇబ్బందులను, కష్టాలను వంతులేసుకుని మరీ వాళ్లిద్దరూ ఏకరవు పెడుతుంటే... 'ఇద్దర్ని' .. నేను ఒక్కదాన్నీ మాటలతో జయించటం అంటే మామూలు విషయం కాదుగా మరి!

* * *

ఎలాగోలా అపూర్వ పెళ్లయింది. అంతే చాలు.. అనుకున్నాను ఇంతకు ముందు. ఎలాగోలా అపూర్వ కాపురం నిలబడింది అంతే చాలు అనుకున్నాను మొన్నీ మధ్య.

ఎలాగోలా అపూర్వ అమ్మ అయింది అంతే చాలు.. అనుకున్నాను.

తనకు ఆడపిల్ల పుట్టిన ఈ రోజు!

ఇంక అపూర్వ మారుతుంది.. కన్నబిడ్డ స్పర్శ, ఆకలి ఏడ్పు, ఇవే తనలోని అమ్మతనాన్ని నిద్రలేపుతాయి. నా మనవరాలే నా బిడ్డ హృదయంలో స్పందనలకు కారణమవుతుంది. తన గుండెలో వాత్సల్యపు వెల్లువను ఉవ్వెత్తున రేపుతుంది...!" అనుకున్నాను నిశ్చింతగా.

ఇన్నాళ్లుగా, ఇన్నేళ్లుగా నేను చేయలేని పనిని నా మనవరాలు చెయ్యబోతున్నందుకు అందమైన అసూయ కూడా కలిగింది నాలో... అదే నా పెదవుల మీదికి చిరునవ్వును తెచ్చింది.

* * *

అపూర్వ ఇంతకుముందు అస్సలు ఫోన్ చేసేది కాదు. ఇప్పుడు రోజుకు నాలుగు ఫోన్లు చేస్తోంది.

నా మీద ప్రేమతో కాదు.. తన కోపాన్నీ, చిరాకును వ్యక్తం చేసుకోవటానికి ఒక శ్రోత అవసరం గనుక.. అందుకు నేనే అవలీలగా దొరికాను గనుక!

దాని కోపానికి కారణం దాని కూతురు.

"అమ్మా! ఇది చూడు.. తెల్లవార్లూ దెయ్యపు పిల్లలా లేచే ఉందీ.. నన్ను ఒక్క క్షణం నిద్రపోనివ్వలేదు... ఈ రోజునాకసలే కాన్ఫరెన్స్ ఉంది" అని ఒకసారి, 'అమ్మా! ఇది ఇందాకటి నుంచీ ఒకటే గుక్క పట్టి ఏడుస్తోంది... అబ్బబ్బ.. చెవులు చిల్లులు పడిపోతున్నాయి..." అని మరొకసారీ చేస్తే మొదటి చిరాకుకు "పసిపిల్లలు అంతే నమ్మా...!" అనీ, రెండో చిరాకుకు 'చీమకుట్టిందేమో.. చొక్కా విప్పిచూడవమ్మా..!" అనీ సముదాయించి చెప్పాను. నేను చెప్పినట్టే చేసింది కాబోలు... అంతలోనే

"నిజంగానే నువ్వు చెప్పినట్లు వీపు మీద గండుచీమ ఉంది. ఎర్రగా.. ఇంత పెద్ద దద్దు వచ్చింది. ఈ విషయం అంత దూరాన ఉన్న నీకెలా తెలిసిందే" అంది ఆశ్చర్య



## ప్రియమణి తెలివి

నాటి తారలతో పోలిస్తే నేటితరం హీరోయిన్లు చాలా తెలివైనవాళ్లు. వందలకొద్దీ సినిమాలు చేయకపోయినా ఒక్క సినిమా హిట్టయితే చాలు, ఆ తర్వాత అమాంతం తమ రేటును పెంచేసి సినిమాలు తగ్గిపోయినా పర్వాలేదన్నట్టుగా తమ తమ సంపాదనల్ని ఇతరత్రా బిజినెస్సుల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ప్రియమణి కూడా తన ఆదాయాన్ని రియల్ ఎస్టేట్‌లో దంప్ చేస్తూ బిజీగా వుందిట. బెంగుళూరులో కొన్ని అపార్ట్‌మెంట్లని కొంతమంది ఫ్రెండ్స్‌తో కలిసి నిర్మిస్తోంది. అలాగే హైదరాబాదులోనూ ఇలాంటి అవకాశం కోసం ప్రయత్నాలు చేస్తోందిట.

పోతూ.

మరోసారి ఫోన్ చేసి "అమ్మా.. నాకు ఈ రోజు ఆఫీసులో ముఖ్యమైన మీటింగ్ ఉంది. దాని కోసం ప్రిపేర్ కావాలి. ఈ పిల్ల ఇందాకటి నుంచీ ఒకటే నసుగుతోంది." అంది.

"ఆకలవుతున్నట్టుందమ్మా! పాలు పట్టు. ఇంట్లో ఉన్నంత సేపూ తప్పక నీ పాలే తాగించాలని చెప్పాను. గుర్తుంది కదా.!" అన్నాను.

"నువ్వు అన్నీ ఏవో సలహాలు ఇస్తుంటావు. దీని కడుపున ఏం భూతం ఉందో ఏమోగానీ గంటకోసారి పాల కోసం వెతుక్కుంటుంది... వళ్లో పడుకోబెట్టుకుంటే! రాత్రులూ అంతే..టయర్డ్ అయి వచ్చి హాయిగా పడుకుందామంటే..పడుకోనివ్వదు. అని అంటే.. "చంటిపిల్లల గురించి అలాగేనా మాట్లాడేది? ఇప్పుడు నువ్వు అమ్మవు. నీ బిడ్డ పట్ల నీకు కొన్ని బాధ్యతలున్నాయి" అని మందలించాను.

రోజూ ఇలా రెండుసార్లో, మూడుసార్లో ఫోన్ చేసి చంటిదాని మీద ఫిర్యాదు చేస్తూ ఉంటుంది. ఆడదానికి 'తల్లిప్రేమ' సహజంగా కలిగే సృష్టికార్యం అంటారు కదా! మరి మా అపూర్వ ఎందుకిలా కఠినంగా, నిర్దయగా ప్రవర్తిస్తోంది. జంతువులు సైతం తమ పిల్లల్ని పొట్టకంటించుకునో, నోటికి కరుచుకునో తిరుగుతూ ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకుంటాయే! దీని మనసులో దాని బిడ్డ పట్ల కూడా ఎలాంటి స్పందనలు కలగనంతగా మెదడు ప్రభావం బలంగా ఉంది. దీని శరీరంలో మనసుకు పిసరంత కూడా జాగా లేనంతగా వళ్లంతా మెదడు వ్యాపించిపోయిందిలా ఉంది. తెలివితేటలు.. తల్లిప్రేమను కూడా దరిచేరనీయనంతగా దీని మీద ప్రభావం చూపిస్తున్నట్టున్నాయి.." అనుకున్నాను ఆశ్చర్యంగా.

అలా ఆలోచిస్తుంటే నా చిన్నారి మనవరాలి ముఖం నా కళ్ల ముందు మెదిలి విపరీతమైన జాలి కలిగింది.

అమ్మ పొత్తిళ్లలో హాయిగా, నిశ్చింతగా నిద్రపోవాల్సిన ఈ పసితనంలోనే దీనికి ఎన్ని కష్టాలు! ఆకలేసి ఏడిస్తే పాలివ్వటానికి అమ్మ విసుక్కుంటుంది. పురుగో.. బూచో కుట్టి బాధేసినా, ఎర్రటి నిప్పును చూసి పట్టుకుందామని పారాడుతూ దగ్గరికి వెళ్లినా పట్టించుకునే వాళ్లు లేకుంటే పిల్లలకూ కష్టాలేగా మరి! కంటికి రెప్పలా కాపాడుతూ, ప్రేమగా గుండెలకు హత్తుకోవాల్సిన అమ్మే తన కెరీర్ క్రేజ్‌లో పడి పట్టించుకోకుంటే ఇంక ఆ చిన్నారులకు దిక్కెవరు?" భయంతో నా గుండె దడదడలాడింది. కన్నబిడ్డకు ఉగ్గుపెట్టి, కాళ్లమీదేసుకుని లాలపోసి, జోలపాడి నిద్రపుచ్చే ఆ పాత రోజులు పోయి హైటెక్ లైఫ్‌స్టయిల్ అమ్మల్లో ఎప్పుడయితే వచ్చిందో అప్పుడే పిల్లల చిన్న జీవితాల్లో.. పెద్ద కష్టాలు మొదలయ్యాయి అనిపించింది మా అమ్మాయి అపూర్వ తన బిడ్డను పెంచుతున్న తీరు చూస్తుంటే!



ఆ మర్నాడు నేను సీడీల షాపులో ఉండగా అపూర్వ ఫోన్ వచ్చింది.

మా మనవరాలి కోసం చిన్నపిల్లల పాటల సీడీ కొందామని వెళ్లాను. 'చందమామ రావే.. జాబిల్లి రావే" 'బుర్రుపిట్ట బుర్రుపిట్ట తుర్రుమన్నదీ" వంటి పాటలన్నీ లామినేటెడ్ బొమ్మలతో సీడీలు దొరుకుతున్నాయని ఎవరో చెబితే.. మా అపూర్వ చెయ్యలేని పనిని ఆ సీడీలయినా చేసి ఆ చిన్నమనసుకు ఆనందం కలిగిస్తాయన్న ఆశతో వెళ్లాను. అలాంటి సమయంలో అపూర్వ నుంచి ఫోన్! నేను కొనబోతున్న సీడీల గురించి తనకు చెప్పబోతుండగా "అమ్మా!" అని గట్టిగా ఉరిమింది అపూర్వ.

"ఏంటమ్మా! ఏమయింది?" అన్నాను ఖంగారుగా.

"ఈ దయ్యపు పిల్లను పెంచటం ఇంక నావల్ల కాదు. ఇందాకటి నుంచీ ఒకటే ఏడుపు.. క్షణం నోరు మూత పడలేదు. కోపం వచ్చి ఒక్కటే సాను.. అయినా మానక పోగా మరింత పెద్దగా ఏడుస్తోంది. వెంటనే వచ్చి దీన్ని తీసికెళ్లి.. నువ్వే దీన్ని పెంచుకో.. నాకు కోపం వచ్చిందంటే దీన్ని నేనేం చేస్తానో నాకే తెలియదు. నాకసలే రేపు ప్రాజెక్టు సబ్మిట్ చేసే ముఖ్యమైన పని ఉంది"

ఆ తరువాత నాకేమీ వినబడలేదు... ఫోన్‌లో నా మనవరాలి ఏడుపు తప్ప!

"నేను వచ్చేస్తున్నాను.. వెంటనే వస్తున్నాను.." అని ఫోన్ పెట్టేసి హడావుడిగా మా వారి ఆఫీసుకు ఫోన్ చేసి నా ప్రయాణం సంగతి చెప్పి.. టిక్కెట్టు బుక్ చేయించుకుని ఆఘమేఘాల మీద వెళ్లిపోయాను. ఈసారి బస్‌లో కాదు.. ఫ్లయిట్‌లో! త్వరగా వెళ్లకుంటే అమ్మ స్థానంలో ఉన్న నా కూతురు.. తన కూతుర్ని ఏం చేస్తుందోనని భయం.

## ఇలియానా తెలుగు

తన నాజూకు నడుముతో తెలుగు ప్రేక్షకుల గుండెల్ని కొల్లగొట్టిన ఇలియానా ఇన్నాళ్లకి తెలుగు నేర్చుకునేందుకు ఓ ట్యూటర్‌ని అపాయింట్ చేసుకుందిట. హిందీ, తమిళంలో తను ఆశించినంత ఆఫర్లు లేకపోవడంతో ఇక తెలుగే తనకి తగినది అనే నిర్ణయానికొచ్చిందేమో తెలుగు బాగా నేర్చుకునేందుకు కుస్తీ పడుతోందిట ఇప్పుడు. అంతే కాదు, భవిష్యత్తులో తన పాత్రకి తనే డబ్బింగ్ చెప్పుకునేలా తయారవాలేది ఆమె తీవ్రంగా భావిస్తోందిట. మంచిదే కదా!